31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 24 జనవరి 2026 | పేజీలు : 8


## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలి

### జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 23 :** జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల 100 శాతం గ్రౌండ్ చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మార్క్ ఔట్ చేయని ఇందిరమ్మ ఇండ్ల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కలిపి మొత్తం జిల్లాలో 11079 ఇండ్లు పెండింగ్ లో ఉన్నాయని, మార్చి 31 నాటికి ఈ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మార్క్ ఔట్ చేయని పక్షంలో వాటిని రద్దు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించి త్వరగా బేస్మెంట్ వరకు -2లో

### మున్సిపల్ ఎన్నికలు

## బిజెపికి మంచి అవకాశం



**-ఎమ్మెల్యే డా.సంజయ్ ఏ పార్టీలో ఉన్నారో ఆయనకే తెలియదు**

**-జీవన్ రెడ్డి పట్ల కాంగ్రెస్ హైకమండ్ తీరు బాధాకరం**

**నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 23 :** మున్సిపల్ ఎన్నికలు బిజెపికి మంచి అవకాశమని, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ ఏ పార్టీలో ఉన్నారో ఆయనకే తెలియదని, మాజీ మంత్రి జీవన్ రెడ్డి పట్ల కాంగ్రెస్ హైకమండ్ తీరు బాధాకరమని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి దారుణంగా ఉందని, మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటడానికి ఇది మంచి అవకాశమని, నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మున్సిపాలిటీల్లో బిజెపి అత్యధిక సీట్లు కైవసం చేసుకుంటుందన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు దొరకడం లేదని ఏద్దేవా చేశారు. మాజీ మంత్రి కేటిఆర్ పై డ్రగ్స్ వినియోగం, రవాణా కేసులు పెట్టాలని, గత ప్రభుత్వ హాయంలో ఫోన్ ట్యాపింగ్ జరిగింది వాస్తవమని, తన ఫోన్ కూడా -2లో

## ధర్మపురిలో వైభవంగా వసంత పంచమి



**ధర్మపురి, చురకలు :** క్షేత్రంలో శుక్రవారం వసంత పంచమి పర్వదిన వేడుకలు వైభవంగా, కన్నుల పండువగా జరిగాయి. రాగల వసంత రుతువుకు శిశిరంలోనే స్వాగతించే పండుగ ఇది. ఈనాడే రతీదేవి కామ దేవత పూజ చేసినట్లు, రుతురాజు వసంతునికి కామదేవుడు మంచి మిత్రుడైనట్లు, కనుక ఈనాడు రతీ, మన్మథ, వసంతుల పూజలు చేయాలని పురాణ కథనం. రుగ్వేదంలో ప్రధానంగా గ్రీష్మ, శారద, వసంత కాలాలు మూడే పేర్కొన బడినాయి. వసంత పంచమి నాటికే మామిడి మున్నగు చెట్లు బాగా చిగురించి, పుష్పిస్తాయి. పనస మున్నగు మున్నగునవి పైరుగాలికి పిందెలుగా మారుతాయి. శీతకాలపు పడిశాలు, దగ్గు, లాంటి రుగ్మతలు క్రమంగా తగ్గుతాయి. ఈ క్రమంలో శుక్రవారం జరిగిన వసంత పంచమి వేడుకల్లో, దేవస్థానం భక్తజన సందోహంతో కిటకిట లాడింది. ముఖ్యంగా చిన్నారులకు అక్షర శ్రీకారం చేయించి విద్యాభ్యాస ప్రారంభ పూజలు నిర్వహించారు. సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఆచరింప చేశారు. భగవత్సేవా కార్యక్రమాలలో భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.

**మహాలక్ష్మీ ఆలయంలో వేడుకలు**

ధర్మపురి క్షేత్రంలో వెలసిన ఆదిశక్తి, జగన్మాత, త్రిగుణాత్మక స్వరూపిణియైన -2లో



## విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**-కస్తూర్బాగాంధీ విద్యాలయంలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 23 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలలో రూ.80లక్షల నాబార్డ్ నిధులతో నిర్మించనున్న అదనపు తరగతి గదులు, మౌళిక వసతుల కల్పన పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాశాలలో నీటి సమస్య ఉందని, నీటి సమస్య పరిష్కారానికి జియోలాజికల్ అధికారి సహకారంతో బోర్ వేసి నీటి వసతికి శాశ్వత పరిష్కారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రహారీ గోడ ఎత్తు పెంచడంతో విద్యార్థినిల భద్రత, మౌళిక వసతులను కల్పిస్తామన్నారు. రాయికల్ కస్తూర్బా విద్యాలయంలో మౌళిక వసతుల కల్పనకు నిధులు మంజూరు అయ్యాయని, బీర్పూర్లో నూతనంగా కస్తూర్బా వి ద్యాలయం ఏర్పాటు చేశామని, ప్రభుత్వం విద్య రంగానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తూ నిధులు మంజూరు చేస్తుందన్నారు. నీట్లో ఉత్తమ ర్యాంకులు సాధించి విద్యార్థులు వారి కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. ఏలాంటి సమస్య ఉన్నా విద్యార్థులు తన దృష్టికి తీసుకరావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె.రాము, మండల విద్యాధికారి చంద్రకళ, ప్రిన్సిపాల్ కవిత, డిఈ సత్యనారాయణ, ఏఈ ధనుంజయ్, అమర్నాథ్రెడ్డి, గిరి నాగభూషణం, ఆడువాల జ్యోతి లక్ష్మణ్, గట్టు సతీష్, గోలి శ్రీనివాస్, చెట్పల్లి సుధాకర్, జుంబర్తి రాజ్ కుమార్, క్యాదాసు నాగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

### "అల్ఫోర్స్" విద్యా సంస్థల్లో

## వసంత పంచమి వేడుకలు

**"అల్ఫోర్స్" విద్యా సంస్థల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు**



చురకలు విలేఖరి,కరీంనగర్, జనవరి, 23 : విద్యార్థులకు వసంత పంచమి ఒక గొప్ప పండుగని మరియు మరియు ఈరోజు సకల విద్యాప్రదాయని, శక్తి స్వరూపిణి, జ్ఞాన ప్రదాయిని సరస్వతి మాతను ఆరాధించడం వలన విద్యలో విజయాలను సాధించడం తథ్యమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక వావిలాలపల్లి లోని విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో వేద బ్రాహ్మణుల సమక్షంలో నిర్వహించినటువంటి వసంత పంచమి వేడుకలకు విశిష్ట అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రతువును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుద్ధిని ప్రసాదించే సరస్వతి మాతను నిత్యం ఆరాధించాలని మరియు అమ్మవారిని వివిధ నామాలతో వివిధ ప్రాంతాలలో కొలవడం జరుగుతుందని వారు చెప్పారు. విద్యార్థులకు జ్ఞానం, వివేకం, బుద్ధి, విజయం, ధైర్యం, అభయం రావాలంటే అమ్మవారిని కొలవాలని మరియు ఈరోజు అమ్మవారి జన్మదినాన్ని పురస్కరించుకొని శిశిర రుతువులో వసంతున్ని స్వాగతించడం జరుగుతుందని వారు చెప్పారు. వేదవ్యాసుడు & వాల్మీకి మహర్షి సైతం సరస్వతి మాతను ఆరాధించి గొప్పవారు అవడమే కాకుండా వేదాలకు గురువులు అయినారని వారు గుర్తు చేశారు. మన భారతదేశంలోని కాశ్మీర్ & బాసర తదితర ప్రాంతాల్లో అమ్మవారి యొక్క ఉత్సవాలను చాలా వైభవంగా నిర్వహించడం జరుగుతుందని -2లో

## మనం దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ బిఎస్‌లత



**చురకలు విలేఖరి, జగిత్యాల జనవరి 23 :** మనం దిన పత్రిక రూపొందించిన 2026 క్యాలెండర్ను శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆవిష్కరించ్చినారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తు ఎప్పటికప్పుడు వార్తలు సమాజం శ్రేయస్సు కొరకు అందిస్తూ నిరంతరం కృషి చేస్తున్న పాత్రికేయ బృందానికి అభినందనలు అని అన్నారు. ప్రభుత్వ పథకాలను అన్ని వర్గాల ప్రజాప్రతినిధులకు ప్రజలకు తెలిసే విదంగా వార్తలు వ్రాస్తూ సమాజంలో ముందుకు వెళ్ళాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మనం దిన పత్రిక జిల్లా ప్రతినిధి మేనేని రవీందర్ రావు,అర్సీ రిపోర్టర్ ఆర్ శ్రీనివాస్,టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ద్యావరా సంజీవ రాజు, సహాయక కార్యదర్శి ఆనంతుల కాంతారావు,నేటి కేసరి జిల్లా స్టాఫర్ రాగం రమేష్,మనం గొల్లపెల్లి మండలం రిపోర్టర్ బి రవి,మాకు రాయలింగం, తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లి మండలంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

### -అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు విద్యాభ్యాసం



**చురకలు విలేఖరి పెగడపల్లి, జనవరి 23 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని అంగన్వాడి కేంద్రాలలో వసంత పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వసంత పంచమిని పురస్కరించుకొని అయితిపల్లి, నందగిరి, వెంగళాయి పేట, నామాపూర్, ఆరవెల్లి, లింగాపూర్ గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాల్లో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. వెంగళాయి పేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు పలకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు మ్యాకల అంజమ్మ -మల్లయ్య యాదవ్, ధనియాల రజిత -సురేష్, మోకెనపల్లి గోపాల్,చిర్ర రజిత -రమణాకర్, ఉప్పులంచ భవాని -లక్ష్మణ్,కాశెట్టి వీరేశం,ఉపసర్పంచులు కుంచె రాజేందర్, గోలి సంజీవరెడ్డి,వార్డ్ మెంబర్లు కూన కుమార్,గ్రామ పంచాయతీ పాలకవర్గాలు, కార్యదర్శులు,అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా సయ్యద్ ముసబ్ అహ్మద్



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 23 :** హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ గా సయ్యద్ ముసబ్ అహ్మద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కమిషనర్ గా పనిచేసిన కె సమ్మయ్య సెక్రెటేరియట్ లోని మాతృ శాఖ అయినా ఆరోగ్య శాఖకు బదిలీ అయ్యారు. అయన స్థానంలో నల్గొండ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన ముసబ్ అహ్మద్ కు పోస్టింగ్ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఇటీవల రాష్ట్రంలో పలు మున్సిపాలిటీల కమిషనర్లను బదిలీ చేసిన విషయం తెలిసిందే.

**ప్రజలు, సిబ్బంది సహకరించాలి : ముసబ్ అహ్మద్**

హుజురాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి, సంక్షేమ పనుల నిర్వహణకు, పారిశుధ్య నిర్వహణకు ప్రజలు, సిబ్బంది సహకరించాలని కొత్త కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ కోరారు. అయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు సమస్యలపై ఫిర్యాదులపై తనను నేరుగా సంప్రదించాలని కోరారు.

# ధర్మపురిలో వైభవంగా వసంత పంచమి

**మొదటి పేజీ తరువాయి..** శ్రీమహా లక్ష్మీ దేవి ఆలయంలో వసంత పంచమి వేడుకలు వైభవోపేతంగా, కన్నుల పండువగా జరిగాయి. భారత దేశంలోనే సుందర వదనారవింద శోభితమైన జగన్మాత, గోదావరి తీరాన భక్తుల పాలిట కల్పవృక్షమై, కోరిన కోర్కెలను తీర్చడం జరుగు తున్నది. చైత్ర బహుళ పంచమి రోజున ప్రాచీన కాలంనుండి ఎడ్లబండ్ల తీర్థములు, రథోత్సవం నిర్వహించ బడుతూ, అశేష జన కుల, ఇల దైవమై విరాజిల్లు తున్నది. ఇటీవలే నూతన విగ్రహ ప్రతిష్ఠ గావించారు. ఈక్రమంలోనే వసంత పంచమి యుక్త శుక్ర వారం పురస్కరించుకుని, దేవస్థానం వంశపారంపర్య నిర్వాహకులు కొరిడె గుండయ్య శర్మ, నరహరి శర్మ, బాల కృష్ణ శర్మ, బొజ్జా కిషన్ శర్మ ల ఆధ్వర్యంలో, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సువాసినులచే సామూహిక లక్ష్మీపూజ, కుంకుమార్చన, లలితా పారాయణం, సువాసినులకు ఐదవ తనాన్ని ఒసంగుచూ, ఆర్థిక ఇబ్బందులను, మానసిక వ్యాధులను తొలగించి, అభీష్ట వరములను, ఆశ్రితుల వృత్తి, వ్యాపార, ఉద్యోగాది అభివృద్ధికై అమ్మ వారి సన్నిధిన నిర్వహించిన ప్రత్యేక పూజాదులలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదానాది ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం దేవస్థాన సంబంధ ఇసుక స్థంభం మంటపంలో వసంతోత్సవం నిర్వహించి, భక్తులపై వసంతం చల్లారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ , ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్ , మరియు సభ్యులు, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ , స్థానిక వేదపండితులు పణతుల వెంకటరమణ శర్మ , పణతుల శంకర్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు,ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు , రమణయ్య , అర్చకులు బొజ్జ సంపత్ కుమార్, నంబి అరుణ్ కుమార్ , చక్రపాణి కిరణ్ కుమార్ , సముద్రాల వంశి, సూపరింటెండెంట్ కిరణ్ , సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

### "అల్ఫోర్స్" విద్యా సంస్థల్లో

## వసంత పంచమి వేడుకలు

**మొదటి పేజీ తరువాయి...** వారు గుర్తు చేశారు. ఉత్సవాలు భాగంగా అమ్మవారి విగ్రహానికి వివిధ ద్రవ్యాలతో, ఫలాలతో, ఫల పంచామృతాలతో, అభిషేకము చేసి వివిధ రకాల పుష్పాలతో పూలమాలతో శోభాయమానంగా అలంకరించి వేడుకలకు మన్న తెచ్చారు. వేడుకలలో భాగంగా విద్యార్థులకు కలలను పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి నిత్యం సరస్వతి మాత శ్లోకాలను పట్టించాలని మరియు విజయాలను నమోదు చేయాలని వారు సూచించారు. విద్యాసంస్థల్లో వసంత పంచమి వేడుకలను గొప్ప పండుగగా నిర్వహించడం ఆనవాయితి అని ఏ సంవత్సరం కూడా రెట్టింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని మరియు వేడుకలో భాగంగా సరస్వతి హోమాన్ని కూడా నిర్వహించి విద్యార్థులకు శుభ ఫలాలు మరియు సమాజంలో శ్రేయస్సు ఉండాలనే సంకల్పంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, సిబ్బంది, తల్లిదండ్రులు శ్రేయోభిలాషులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...** పనులు జరిగేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎంపీడీవోలు, సంబంధిత అధికారులతో సమన్వయంతో పని చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలన్నారు. మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో మండలంలో వివిధ స్టేజీలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు మార్చి నాటికీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇండ్ల నిర్మాణానికి నిధులు లేని పక్షంలో మహిళా సంఘాల ద్వారా స్వయం సహాయక రుణాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఆర్డీవో పాల్గొన్నారు.

### మున్సిపల్ ఎన్నికలు

## బిజెపికి మంచి అవకాశం

**మొదటి పేజీ తరువాయి...** ట్యాప్ చేశారన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఏ పార్టీలో ఉన్నారో ఆయనకే తెలియదని, గతంలో తనను కలిసింది అడ్మినిస్ట్రేషన్ పరంగానే, ఆర్గనైజేషన్ పరంగానే కలిశారన్నారు. సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జీవన్రెడ్డి తనకు తండ్రితో సమానమని, ఆయన పట్ల కాంగ్రెస్ హైకమాండ్ వ్యవహ రిస్తున్న తీరు బాధాకరమన్నారు. ఎన్నికల సమయం కాకపోతే తానే ఆయనను స్వయంగా కలిసి మాట్లాడేవాడనని, కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ జీవన్ రెడ్డిని ఈ వయస్సులో హాసించడం పెద్ద పాపమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిజాయితీపరుడు అయితే బిఆర్ఎస్ లీడర్లు జైలుకు వెళ్తారని, సీఎం రేవంత్రెడ్డి చిత్తశుద్ధితో పని చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, మాజీ ఎంపి బోర్లకుంట వెంకటేష్ నేత, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణి, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా ఇన్చార్జి గడ్డం శ్రీనివాస్, నాయకులు లక్ష్మారెడ్డి, వనిత, తిరుపతి, శ్రీనివాస్, గంగాధర్, సత్యనారాయణరావు, డా.రఘు, అంజన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 23 :** పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి మరియు గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు చేస్తున్న ప్రజా సేవకు ఆకర్షితులై పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 29వ వార్డు బి.ఆర్.ఎస్ పార్టీ తాజా మాజీ కౌన్సిలర్ ఇల్లందుల కృష్ణమూర్తి – రజిని వారితో పాటు కొత్తపల్లి శ్రీనివాస్ – చంద్రకళ, అవునూరి రవికుమార్, వెళిశాల నవీన్, అవునూరి శ్రీకాంత్ మరియు 10వ వార్డుకి చెందిన బీజేపీ పార్టీ నాయకులు అక్కపేల్లి సుజాత –క్రాంతి, ముప్పిడి సమ్మయ్య, మెరుగు రవి, దూస సుధాకర్, మాడిశెట్టి రాము,ముప్పిడి సతీష్, ముప్పిడి సంపత్, ముప్పిడి చందు, మాడిశెట్టి ఉపేందర్, దూస శాంతి కుమార్, రేగుల రాజేష్,దాసరి శ్యాంసుందర్,ముప్పిడి లింగస్వామి, ముప్పిడి రాజ్, కుమార్, ముప్పిడి హరిప్రసాద్, ముప్పిడి రోహిణి గార్లు మరియు 5వ వార్డుకి చెందిన బీజేపీ & బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కోదాటి వెంకటేశ్వర రావు, కాంపల్లి కొమురయ్య, కాంపల్లి సందీప్ రాజు, కాంపల్లి అనిల్, ముప్పిడి భారతి, ముప్పిడి సమ్మయ్య గార్లతో పాటు 100 మంది వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఉన్న నియంతృత్వ పాలనకు ప్రభుత్వానికి స్వస్తి పలికి ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఏర్పరిచారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అధికారం చేపట్టిన సంవత్సరన్నర కాలంలోనే ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఒక్కొక్క హామీని అమలుపరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారని అన్నారు.

# ఐటీ హబ్‌తో జిల్లాలకు ఉద్యోగ శక్తి..రాష్ట్రానికి సమతుల్య ప్రగతి

**-నూతన జిల్లాల్లో ఐటీ హబ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ చూపాలి**



**(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)**

తెలంగాణ రాష్ట్రం ఐటీ రంగంలో దేశానికే దిశానిర్దేశం చేసిన రాష్ట్రంగా గుర్తింపు పొందింది. హైదరాబాద్ ప్రపంచస్థాయి ఐటీ హబ్‌గాఎదిగి రాష్ట్రానికి ఆదాయం,ఉపాధి, అంతర్జాతీయ గుర్తింపును తీసుకొచ్చింది .అయితే ఈ అభివృద్ధి రాజధానికే పరిమితమవడం వల్ల జిల్లాల యువతకు ఆ వెలుగు సమానంగా అందడం లేదు. ఉద్యోగాల కోసం వలస బాట పట్టడం ఇప్పటికీ తప్పని పరిస్థితిగా మారింది. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రాల్లో,ముఖ్యంగా జగిత్యాల వంటి నూతన జిల్లాల్లో ఐటీ హబ్‌లు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఒక ప్రాంతీయ కోరిక మాత్రమే కాదు.. ఇది తెలంగాణ భవిష్యత్ అభివృద్ధికి సంబంధించిన మౌలిక ప్రశ్న. జగిత్యాల జిల్లాతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రతి ఏటా వేలాది మంది విద్యార్థులు ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ పూర్తి చేసి హైదరాబాద్, బెంగళూరు, ముంబయి వంటి మహానగరాలకు, కొందరు విదేశాలకు కూడా వెళ్లి ఐటీ ఉద్యోగాలు చేస్తున్నారు. నెలకు రూ. 20 వేల నుంచి రూ. 40 వేల వరకు జీతాలు వచ్చినా, అక్కడి జీవన వ్యయం,అద్దెలు, ప్రయాణ ఖర్చులు, కుటుంబానికి దూరంగా ఉండాల్సిన పరిస్థితులు వారి జీవితాన్ని ఒత్తిడికి గురిచేస్తున్నాయి. చేతిలో జీతం ఉన్నా,చేతిలో నిల్వ ఉండడం లేదు. మనశ్శాంతి మరింత దూరమవుతోంది. ఇది కేవలం ఆర్థిక సమస్య కాదు.. సామాజిక, కుటుంబ వ్యవస్థలపై పడుతున్న ప్రభావం. ఇదే జగిత్యాల జిల్లా కేంద్రంలో ఐటీ హబ్ ఏర్పాటు చేస్తే పరిస్థితి పూర్తిగా మారుతుంది. స్థానిక యువత తమ ఊరిలోనే ఉద్యోగాలు చేసుకుంటూ వ్యవసాయం, కుటుంబ వృత్తులను కొనసాగించ గలుగుతుంది. తల్లిదండ్రులు, భార్యా పిల్లలతో కలిసి సొంత ఇంట్లోనే జీవిస్తూ ఉద్యోగం చేయగల అవకాశం కలుగుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊపిరి వస్తుంది. చిన్న వ్యాపారాలు, సేవారంగం విస్తరిస్తాయి. వలసలు తగ్గి సామాజిక స్థిరత్వం పెరుగుతుంది. ఇది కేవలం ఉద్యోగాల సృష్టి మాత్రమే కాదు.. సామాజిక సమతుల్యతకు దారి తీసే అభివృద్ధి నమూనా. ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలోని పలు పట్టణాల్లో ఐటీ పార్కులు, ఐటీ హబ్‌ల విస్తరణపై ప్రకటనలు చేసింది. ఇప్పుడు ఆ మాటలను స్పష్టమైన విధానంగా మార్చాల్సిన సమయం వచ్చింది. ప్రతి జిల్లాకు కనీసం ఒక ఐటీ హబ్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో దశలవారీ కార్యాచరణ రూపొందిస్తే, తెలంగాణ దేశంలోనే ఒక ప్రత్యేక అభివృద్ధి మోడల్‌గా నిలుస్తుంది. రోడ్లు, విద్యుత్, ఇంటర్నెట్ వంటి మౌలిక వసతులు జిల్లాల్లో ఇప్పటికే చాలా వరకు అందుబాటులో ఉన్నాయి. అవసరమైంది రాజకీయ సంకల్పం, పరిపాలనా సమన్వయం,పరిశ్రమలకు అనుకూల వాతావరణం. జిల్లాల్లో ఐటీ హబ్‌లు ఏర్పడితే హైదరాబాద్‌పై భారం తగ్గడమే కాకుండా,రాష్ట్రంలోని మానవ వనరుల్ని సమర్థంగా వినియోగించుకున్నట్ల వుతుంది. పరిశ్రమలకు కూడా ఇది లాభదాయకమే. నగరాలతో పోలిస్తే జిల్లాల్లో భూమి,అద్దెలు,నిర్వహణ వ్యయం తక్కువగా ఉంటుంది. స్థానికం గా నైపుణ్యం కలిగిన యువత అందు బాటులో ఉంటుంది. విన్‌విన్ మోడల్ ఇది. యువతకు ఉపాధి, పరిశ్రమలకు వ్యయ తగ్గింపు, ప్రభుత్వానికి సమతుల్య అభివృద్ధి. ఇక ముఖ్యంగా, "ఉద్యోగాల కోసం నగరాలకు వలస" అన్న పాత ఆలోచనకు తెరదించాల్సిన అవసరం ఉంది. ఉద్యోగాలే జిల్లాలకు రావాలి అన్నదే కొత్త దృష్టికోణంగా ప్రభుత్వం స్వీకరించాలి. ఐటీ హబ్‌లు కేవలం భవనాలు కాదు..అవి జిల్లాల భవిష్యత్ కు పునాది. నూతన జిల్లాల్లో ఐటీ హబ్‌ల ఏర్పాటు ద్వారా యువత ఆశలు నిలబడతాయి,కుటుంబ వ్యవస్థ బలపడుతుంది,గ్రామీణపట్టణ విభేదం తగ్గుతుంది. ప్రభుత్వానికి ఇది ఒక విజ్ఞప్తి మాత్రమే కాదు..ఒక అవకాశం. జగిత్యాల వంటి జిల్లాలతో మొదలుపెట్టి, రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఐటీ హబ్‌లు ఏర్పాటు చేయాలనే లక్ష్యాన్ని స్పష్టంగా ప్రకటించి, కాలపరిమితితో కూడిన కార్యాచరణ చేపడితే..అది చరిత్రాత్మక నిర్ణయంగా నిలుస్తుంది. ఐటీ హబ్‌ల ద్వారా జిల్లాలకు ఉద్యోగ శక్తి..అదే తెలంగాణకు సమతుల్య ప్రగతి.

**తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఐటి హబ్ ఏర్పాటు చేయాలి**

**ప్రవాస భారతీయుడు వద్దేపల్లి గంగాధర్**

జగిత్యాలకు చెందిన ప్రవాస భారతీయుడు, అమెరికాలో స్థిరపడి సాఫ్ట్‌వేర్ రంగంలో అనుభవం సంపాదించిన వద్దేపల్లి గంగాధర్ జిల్లాల అభివృద్ధిపై తనదైన దూరదృష్టిని వ్యక్తం చేస్తున్నారు. "ముప్పై ఏళ్లుగా అమెరికాలో ఉంటున్నా.. నా ఆలోచనలు మాత్రం నా పుట్టిన నేల జగిత్యాల చుట్టూనే తిరుగుతాయి. చదువుకున్న యువత ఉద్యోగాల కోసం హైదరాబాద్, బెంగళూరు, విదేశాలకు వలస వెళ్లడం నాకు బాధ కలిగిస్తోంది. జిల్లాల్లోనే ఐటీ హబ్‌లు ఏర్పాటు చేస్తే యువత కుటుంబాలతో కలిసి సొంత ఊరిలోనే ఉద్యోగాలు చేసుకునే అవకాశం ఉంటుంది. ఇది కేవలం ఉద్యోగాల విషయం కాదుజిల్లాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఇదే బలమైన పునాది. ప్రభుత్వం ముందడుగు వేస్తే, పరిశ్రమలు జిల్లాలకు రావడానికి సిద్ధంగా ఉంటాయి. జిల్లాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం నిజమైన ప్రగతిబాట లో నడుస్తుంది"అని ఆయన స్పష్టమైన సందేశాన్ని ఇస్తున్నారు.

## కౌన్సిలర్గా పోటీకి యేముల పుష్పలత సన్నద్ధం



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, జనవరి 23 :** రాబోయే హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 13వ వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు సహకారంతో ఆమె హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. తనకు ప్రజలు కౌన్సిలర్ గా అవకాశం ఇవ్వాలని వార్డు అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని,ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ ఉందని,ఆ పార్టీ గెలిస్తేనే అభివృద్ధి పనులు,సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా అమలు అయ్యే అవకాశం ఉందన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (23) :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సమక్షంలో శుక్ర వారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన ముఖ్య నాయకులు గూడ ఎలిసే రాజు,గూడ రాజారెడ్డి, పత్తిరెడ్డి గంగారెడ్డి, పత్తి రెడ్డి నర్సారెడ్డి,నాంపల్లి రాజేందర్,కుర్మా గంగాధర్,నాంపల్లి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీలోకి చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి,మాజీ ఎంపిపి నేరెళ్ల దేవేంధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, భూమారెడ్డి,ముక్కెర వేణుగోపాల్ యాదవ్, వేల్మాల శ్రీనివాస్ రావు,కుంబాల ప్రశాంత్, పిట్టల వంశీ, కనుక జగన్, పిట్ల సాయి కుమార్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 23 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్రావుపేట ఉన్నత ప్రాథమిక పాఠశాలలోశుక్రవారం ప్రధానోపాధ్యాయులు నర్మల గంగన్న ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్వ విద్యలకు ఆధారమైన సరస్వతి దేవి చిత్రపటం వద్ద విద్యార్థుల పుస్తకాలు,కలములు, పలకలు, బలపాలుంచి పూజలుచేశారు. పాఠశాలలో ఈ విద్యా సంవత్స రం కొత్త గా యూకేజీ ప్రారంభిం చిన సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి, పాఠశాలలో చదివే విద్యార్థుల పుస్తకాలు,కలములు, పలకలు, బలపాలు, ఇవ్వడం జరిగింది. అనంతరం గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని విద్యా ర్థులకు ఆటల పోటీలునిర్వహిం చారు. జాతీయ ఓటర్ల దినోత్స వం సందర్భంగా ఉదయం 11 గంటలకు విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు జి మునీంద్ర,సిహెచ్ వనిత, భవాని,శిరీష, జై సింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సత్యవతి, మహిళా సంఘం చైర్మన్ అరుణ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో "వసంత పంచమి" చిన్నారులకు అక్షరాభ్యాసం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 23 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో వసంత పంచమి పురస్కరించు కొని శుక్రవారం సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి, అంగన్వాడి టీచర్స్ రమాదేవి, స్వప్న, నవ నీత ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ సరస్వతి దేవి పుట్టిన రోజు వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం విశేషమన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేందర్ రెడ్డి, అనూష దంపతులు చిన్నారులకు పలకలు, బలపాలు పంపిణి చేసి గణేష్ ఆచారి ప్రత్యేక పూజలతో అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆండాలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి గోమతి, ఉపసర్పంచ్ క్రాంతి, పాలకవర్గ సభ్యులు గంగారెడ్డి, రవి, సంతోష్, యాదగిరి, రాయమళ్ళు, శ్యామల, స్వప్న, అర్చన, గంగమ్మ, మాజీ సర్పంచ్ బొమ్మరవేణి రాజేషం గోపాల రావు, స్కూల్ టీచర్స్, ఆశ వర్కర్స్,సి ఏ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగ వసంత పంచమి వేడుకలు

**-పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం**

**-సరస్వతి పూజ నిర్వహించిన విద్యార్డులు**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ, యామపుర్, ఫకిర్ కోండాపుర్,వేములకుర్తి,బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కేశాపుర్, కోజన్ కోత్తుర్, కోమటికోండాపుర్,వర్షకోండ, డబ్బ, అమ్మకపెట్, ఇబ్రహింపట్నం గ్రామలలో శు క్రవారం వసంత పంచమి సందర్భంగా అలయాలలో భక్తులు ప్రత్యేక పుజలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలో విధ్యర్డులు సరస్వతి అమ్మవారి కీ ప్రత్యేక పుజలు నిర్వహించారు. అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాల లలోని చిన్నారులకు సాముహిక అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించి పుస్తాకాలు,పలకలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంఇఓ బండారి మదు,అయిగ్రామల సర్పంచ్ లు,ఉపసర్పంచ్ లు,పలు పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టిచర్లు విధ్యర్డులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**-సరస్వతి,లలితమాత,ధన్వ శీతరి ఆలయాల్లో సరస్వతీ పూజలు**



**చురకలు విలేకరి జగిత్యాల జనవరి (23) :** జగిత్యాల జిల్లాలో వసంత పంచమి సందర్భంగా ఆలయాలు భక్తులతో పోటెత్తాయి.ముఖ్యంగా సరస్వతి మాతకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.జగిత్యాల సమీపంలోని నూకపల్లిలోనీ సరస్వతి ఆలయంలో అమ్మవారికి చిన్నారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, మాకు మంచి చదువులు ఆబ్బెలా దీవించాలని పుస్తకాలు పెట్టి మొక్కు కున్నారు.పొలాస లలితమాత ఆలయం లో ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో మహిళలు శ్రీచక్రాలకు కుంకుమ పూజలు చేశారు. లలిత సాహస్ర నామ పారాయణం చేసి సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేశారూ.శ్రీ సూర్య ధన్వాంతరి దేవాలయంలో వసంత పంచమినీ పురస్కరించుకొని శ్రీ సూర్య ఆంజనేయ స్వామి ఉపాలయానికి శు క్రవారం నిర్మాణానికి భూమి పూజ చేశారు.ధనలక్ష్మి ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకము, తామర పువ్వులతో అమ్మ వారికి ధనలక్ష్మి యాగం, కుంకుమ పూజ అనంతరం లక్కి డ్రా తీసి ముగ్గురు మాతలకు చీరలు ఇచ్చారు.అలాగే గుట్ట రాజేశ్వర స్వామి సన్నిధిలో శివ పురాణ ప్రవచనం నాల్గవ రోజు బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర్ శర్మ శివ పురాణం గురించి ఆసక్తికరంగా వివరించారు.ఈ కార్యక్రమములో ఫౌండరి చైర్మెన్ డాక్టర్ వద్ల గట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, ఆలయ ప్రెసిడెంట్ ముత్యాల రామలింగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, చెల్లం స్వరూప, మహేందర్, సత్తయ్య, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, రమేష్ రెడ్డి,తావుట్ రాంచంద్రం, ఉటూరి కళ్యాణి, ఉటూరి హరీష్, సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి వడ్ల గట్ట శంకర్, కోశాధికారి వడ్లగట్ట స్వాతి, సహాయ కోశాధికారి వడ్లగట్ట గోపి, ధర్మకర్తలు వొడ్నాల లత, భారతాల గీత, సభ్యులు జయ శ్రీ, సుజాత,శ్రీ నిజ, రంగ స్వప్న,పాంపట్టి సులోచన, వనజ, ఉటూరి అర్చన, శైలజ, జంగిలి విజయ, రజిత, ప్రసన్న, హర్షిణి, జమున, భాగ్య లక్ష్మి,తిరుపతి, అర్చకులు గుంటి జగదీశ్వర్, అజయ్ శర్మ, ప్రణయ్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ప్రారంభం



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జనవరి 23 :** కోరుట్ల పట్టణంలో సేవా రంగానికి మరో మైలురాయిగా నిలిచేలా నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ప్రారంభమైంది. పట్టణంలోని నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయాన్ని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ సమాజంలో విద్యాపరంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూతనివ్వడమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు విద్యా ప్రోత్సాహకాలు స్కాలర్‌షిప్‌ల రూపంలో సహాయం అందించడంతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు అవసరమైన వైద్య సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.అలాగే అత్యవసర వైద్య ఖర్చులు, మందులు, చికిత్సల కోసం సహాయం చేయడంతో పాటు, భవిష్యత్తులో ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమాజంలోని ప్రతి అవసరమున్న వ్యక్తికి నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ట్రస్ట్ సభ్యులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని ట్రస్ట్ సేవా కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కోరుట్ల పట్టణంలో సేవా భావంతో ముందుకు సాగుతున్న ఈ ట్రస్ట్ భవిష్యత్తులో మరింత విస్తృతంగా ప్రజలకు సేవలు అందిస్తుందనే ఆశాభావాన్ని పలువురు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, సుఖేందర్, బొడ్ల రమేష్, తిప్పిరి గంగాధర్, తిప్పిరి సుమ, వినిత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు

# ఘనంగా నిర్వహణ




**చురకలు ప్రతినిధి కోరుట్ల, జనవరి 23 :** కస్తూరిబా గాంధీ బాలికల పాఠ శాల,కల్లూరులో జాతీయ ఓటరు దినో త్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ఆర్డీవో జీవాకర్ రెడ్డి,జిల్లా విద్యాధికారి కె. రాము,తహసీల్దార్ కృష్ణ చైతన్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులకు ఎన్నికల్లో ఓటరు పాత్ర ప్రాధాన్యత, ప్రజాస్వామ్య విధానంలో మంచి నాయ కులను ఎలా ఎన్నుకోవాలి, నేటి బాలలే రేపటి పౌరులుగా దేశ భవిష్యత్తును ఎలా తీర్చిదిద్దుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు.ఓటింగ్ సరళి, ఓటు విలువపై విద్యార్థులకు వివరిం చారు.అనంతరం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వ హించిన డ్రాయింగ్,పెయింటింగ్, వ్యాస రచన పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం, జిల్లా సెక్టోరియల్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను ఇంట్లోనుంచి గెంటేసిన కొడుకు



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 23 :** జగిత్యాల జిల్లా వెల్కటూర్ మండలం జగదేవ్ పేట గ్రామానికి చెందిన బద్దం అనంత రెడ్డి(80),చంద్రమ్మ (75) అనే వృద్ధ తల్లి దండ్రుల నుకొడుకు కృష్ణారెడ్డిఇంట్లోంచి కొట్టి గెంటి వేయగా జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు.కాగా శుక్రవారం ఆ వృద్ధ తండ్రి ఆర్డీవో కార్యాలయం ఆవరణలో తన గోడు విలేకరుల కు వినిపించారు.తన కొడుకుకు5 ఎకరాలు ఇచ్చినప్పటికీ,ఇంకా మిగిలిన తన పేరిట పట్టా ఉన్న 4 ఎకరాల 35 గుంటలు,తన భార్య పేరిట పట్టా ఉన్న 1 ఎకరం 38 గుంటల భూమిని సైతం బలవంతంగా కొట్టి పాస్‌బుక్ గుంజు కొని బ్యాంక్‌లో మార్టిగేజ్ చేయించి అప్పు తీసుకొని తల్లి అనారోగ్యంతో ఉన్నప్పటికీ తల్లి దండ్రులమైన మమ్మ ల్ని బలవంతంగా చంపుతామని కొట్టు తూ ఇంట్లోంచి బయటకు గెంటి వేషాడ ని ఆ తండ్రి రోధించాడు.సీనియర్ సిటి జెన్స్ జిల్లా అధ్యక్షులు హరిఅశోక్ కుమార్ ఆ కొడుకుకు ఫోన్ చేసినా స్పందించక పోవడంతో ఆర్డీవో కార్యాల యం ఏవో రవికాంత్కు ఫిర్యాదు చేయ గా వయో వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు.తన కొడుకుతో ప్రాణ భయం ఉందని సీని యర్ సిటిజన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయంతో ఎస్పీకి ఫిర్యాదు చేస్తానని ఆ వృద్ధ తండ్రి విలేకరుల ముందు రోదిస్తూ చెప్పాడు.సీనియర్ సిటిజెన్స్ జిల్లా ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి నాయినిసంజీవ రావు తదితరులున్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి 23 :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో,కేశాపుర్, వర్షకోండ తదితర గ్రామలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భముగా యువజన సంఘాల సమితి మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సంగ్రామం లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఆజాద్ హింద్ ఫౌజ్ ఆర్మీని స్థాపించి దేశ స్వాతంత్ర్యం కోసం ఆంగ్లేయులతో పోరాడాడు అని, మీరు నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అని ఎందరికో పోరాట స్ఫూర్తిని అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోనుకంటీ వెంకట్, ఉప సర్పంచ్ లు నాంపల్లి రమేష్,బజన్నోల శ్రీధర్, నాయకులు భోనగిరి భుమేశ్, వార్డు సభ్యులు కల్లెడ రాజశేఖర్, బొమ్మన గణేష్ ,సేవాదళ్ మండల అధ్యక్షుడు సొల్లు ముత్యం ,మాజీ ఎంపీటీసి సభ్యులు గూడ రాజారెడ్డి,బంగారు హరిదాసు,తిమ్మని సురేష్,గూడ గంగారెడ్డి,గంగాధర్, రాజారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## ఉచిత స్కూల్ బ్యాగుల పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం అమెరికా నివాసి అయిన తుమ్మల సతీష్ కుమార్ విజయలక్ష్మి దంపతుల సహకారంతో ఉచిత స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ బాస శ్రవణ్, ఉప సర్పంచ్ సతీష్ కుమార్,ఏ ఏ పీ సి చైర్మన్ బోద భాగ్య , మండల విద్యాధికారి బండారి మధు పాల్గొని పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం దాతలు ముందుకు రావడం శుభసూచకమని ఇట్టి కార్యక్రమంలో సుమారు 25000 రూపాయలు విలువ గల స్కూల్ బ్యాగ్స్ ని విద్యార్థులకు అందించిన దాతలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుర్రాల విజయలక్ష్మి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రదానోపాధ్యయులు భూపతి, ఉపాధ్యాయులు వేణుగోపాల్,నరేష్, మంజునాథ్,వేదశ్రీ,అశోక్, రాజేంద్రప్రసాద్, స్వామి,భూలక్ష్మి,సుమతి,వనిత,ఉదయశ్రీ,రత్నమాల,గిరిజ తదితరులు పాల్గొన్నారు.

## స్లేట్ హైస్కూల్లో వసంత పంచమి వేడుకలు



**చురకలు విలేకరి జగిత్యాల జనవరి (23) :** వసంత పంచమిని పురస్క రించుకొని జగిత్యాలలో పలు పాఠశాలల్లో వేడుకలను యాజమాన్యాలు ఘనంగా జరిపారు.జగిత్యాల పట్టణంలోని స్లేట్ హైస్కూల్లో సరస్వతీమాత చిత్రపటాన్ని అందంగా పూలమాలలతో అలంకరించి భక్తి శ్రద్ధాలతో పాఠశాల నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు.సరస్వతీమాత ముందు విద్యార్థుల పుస్తకాలు, పెన్నులు ఉంచిన విద్యార్థులు పూజలు చేసి చదువులో ముందుడేలా చూడాలని వేడుకు న్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో పాటు పాఠశాల యాజమాన్యం రాజ్యలక్ష్మి, తిరుపతి, జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# సంఘం బలోపేతం కోసం నందికిషన్ కృషి అమోఘం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 23 :** ఎల్లారెడ్డిపేట మండల మున్నూరు కాపు సంఘం బలోపేతం కోసం సంఘ ఆర్థిక ఎదుగుదలకు నందికిషన్ కృషి అమోఘమని సంఘం ప్రతినిధులు కొని ఆడారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో ఎల్లారెడ్డిపేట మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నంది కిషన్ 13 ఏండ్లు మండల అధ్యక్షునిగా పనిచేసి నేడు వీడ్కోలు తీసుకుంటున్న సందర్భంగా శుక్రవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది.అదేవిధంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మేడిశెట్టి శ్రీనివాసును నూతన పాలకవర్గాన్ని పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా పూలమాలలు వేసి శాల్వాలు కప్పి సన్మానించారు,నేడు వీడుకోలు తీసుకుంటున్న మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు నంది కిషన్ మాట్లాడుతూ 13 ఏండ్లు తనకు కుల సోదరులు మండల అధ్యక్షునిగా అవకాశం ఇచ్చారని 116 సభ్యత్వంతో సంఘాన్ని ప్రారంభించామని,9లక్షలతో సంఘము కోసం స్థల



సేకరణ చేశామన్నారు.అందరి సహకారంతో బలోపేతముకు పాలక వర్గం మాజీ మంత్రి సిరిసిల్ల శాసన సభ్యులు కేటీఆర్ సహకారంతో 14 లక్షలు మంజూరు చేయగా దాంతో భవనం నిర్మాణం చేసుకున్నామన్నారు 3 లక్షలతో సంఘం ప్రహరి గోడ నిర్మాణం చేసుకున్నామన్నారు.సంఘం బలోపేతనికి నూతన అధ్యక్షులు మేడిశెట్టి శ్రీనివాస్ పాలక కార్యవర్గం కృషి చేయాలని అందుకు నా వంతు సహకారం అందిస్తానన్నారు.రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ప్రతినిధి మీసం రాజ్యం మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట ఉమ్మడి మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం స్థాపన కోసం ప్రయత్నం చేసిన మొదట్లో బండారి బాల్ రెడ్డి తాను పలువురితో పలు అవమానాలకు గురి అయ్యామని అయినప్పటికీ స్థాపించి ఈ స్థాయికి తీసుకరావడంలో తమ వంతు సహకారం ఉందన్నారు. మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి సంఘ సభ్యులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి బండారి బాలైడ్డితో పాటు మిట్టపల్లి బాలయ్య,అనిల్,పలువురు వక్తలు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి నంది కిషన్ అధ్యక్షుడిగా విశేషంగా కృషి చేశాడని ఆయనను ఎంత పొగడినా తక్కువేనని నంది కిషన్ చేసిన సేవలను కొనియాడారు. మున్నూరు కాపు సంఘానికి చెందిన నాయకులు కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ ఏ పార్టీలో ఉన్న సంఘ అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో కీలకపాత్ర పోషించాలని అప్పుడే సంఘం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణపురం సర్పంచ్ దోమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నంది కిషన్‌ను సన్మానించారు. మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులుగా మేడిశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా శీలం అనిల్,వద్నాల రాజు,చాకినాల నారాయణ ప్రధాన కార్యదర్శిగా సిరిపురం మహేందర్ కోశాధికారిగా చెట్పల్లి కిష్టయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన పాలకవర్గంతో పాటు పాత పాలక వర్గాన్ని మండల మున్నూరు కాపు సంఘం సభ్యులు, వివిధ గ్రామాల సంఘాల అధ్యక్షులు పాలకవర్గం సభ్యులు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## ఆత్మీయ సన్మానం..!



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 23 :** కమాన్‌పూర్ మండలంలోని పలువురిని మల్లీ మనోహర్ రావు ఘనంగా సన్మానించారు.ఛత్రపతి శివాజీ యువసేన నూతన అధ్యక్షులు మల్యాల శేఖర్ గౌడ్, కమాన్ పూర్ 11వ వార్డ్ సభ్యులు మేరుగు కుమార్‌లకు శాలువాలు కప్పి సిద్ధిపల్లె ఉప సర్పంచ్ కొత్తపల్లి సతీష్,సామాజిక కార్యకర్త ఇనగంటి మురళి మనోహర్ రావులు ఆత్మీయ సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో జంగపల్లి పెద్ద శ్రీనివాస్,చిన్న శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 23 :** వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోశుక్రవారం తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం ప్రిన్సిపాల్ కె.రాజి రెడ్డి నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుంచి పబ్లిక్ పరీక్షలు ఉన్నందున విద్యార్థులు ఈ ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని మంచిగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు.తల్లిదండ్రులకు విద్యార్థులు సెల్ ఫోన్స్‌ను వాడకుండా టీవీలను దూరంగా ఉండేవిధంగా చూడాలని సూచించారు.కళాశాల అభివృద్ధిలో భాగంగా డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారు ల్యాబ్ మెటీరియల్ కొరకు రూ.50వేల డిజిటల్ విద్యా బోధన కొరకు రెండు ఐఎఫ్‌బి ప్యానల్స్,రెండు ఐడిపి ప్యానల్స్ మంజూరు చేయడంతో వచ్చే విద్యా సంవత్సరం ఈ కళాశాలలో ఎక్కువమంది అడ్మిషన్ పొందే విధంగా డిజిటల్ విద్యాబోధన జరుగుతుంది. మండలంలోని విద్యార్థిని విద్యార్థులు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.ఈ కళాశాలలో చదివి ఉన్నత స్థాయిలో చేరినటువంటి ముషరాఫ్ తండ్రి మహమ్మద్ ఖాదర్ నీ శాల్వతో సన్మానించారు.కార్యక్రమంలో కళాశాల గ్రంథపాలకుడు ఎన్ రామ్మోహన్,అధ్యాపకులు భాస్కర్,సుమలత,కల్పన,జైపాల్ రెడ్డి,రవీందర్ కరుణ,స్వప్న,శోభన్ బాబుతో పాటు కళాశాల బోధనేతర సిబ్బంది ఎండి జమీల్ రాజశేఖర్ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు నిర్వహించడం హర్షనీయం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 23 :** యువత గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు నిర్వహించాలని యువత క్రీడల వైపు మొగ్గు చూపాలి అని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కమాన్ పూర్ మండల బ్యాడ్మిన్ టోర్నమెంట్ ను కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణగౌడ్ ప్రారంభించారు.యువత ఇటువంటి క్రీడలను ప్రోత్సహించి క్రీడలు నిర్వహించాలని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో యువత విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని ఆయన అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రఫిక్ సోహెల్ పాల్గొన్నారు. అలాగే బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న మేడగోని సాయికిరణ్ , కనుకుల మారుతి, తుళ్ల రాకేష్, బొమ్మడి వినయ్, జంగాపల్లి అభి, చిన్న సిద్ధార్థ, కోలేటి మహేష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



**విజేతలకు బహుమతుల అందజేత.....**

కమాన్ పూర్ మండలకేంద్రంలో ఈ నెల 21,22వ తేదీల్లో కమాన్ పూర్ మండల టోర్నమెంట్ జరిగినది. హోరహోరిగా జరిగిన బ్యాట్మెంటన్ లో మొదటి విజేతలుగా పొందిన మేడగొని సాయికిరణ్, కోలేటి మహేష్ టీం, రెండవ విజేత కల్వల రాకేష్ ,బుర్ర సాయికిరణ్ టీం గెలుపొందగా, మొదటి విజేతలకు 2000/- రూ. దొనికెన వినయ్, రెండవ విజేతలకు గుజ్జా రణధీర్ 1000/- రూలు అందజేయగా. అలాగే గెలుపొందిన వారికి దొనికెన సదానందం, పెండ్యాల సంతోష్‌ల స్మరాకార్థంగా షీల్డ్ లు మేడగొని సాయి కిరణ్ అందజేశారు.

# ఉపాధి హామీ కూలీలకు పనికి తగ్గ వేతనం చెల్లించాలి

**-జాబ్ కార్డు కలిగిన కూలీలందరికీ పని కల్పించాలి**
**-డిఆర్డిఓ రఘువరన్**



**చురకలు విలేఖరి పెగడపల్లి, జనవరి 23 :** ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు పనికి తగ్గ వేతనం చెల్లించాలని, ప్రతి గ్రామంలో జాబ్ కార్డు కలిగిన కూలీలందరికీ ఉపాధి హామీలో పని కల్పించాలని జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్ ఆదేశించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని బతికపల్లి, దోమలకుంట, ఆరవెల్లి గ్రామాలను డిఆర్డిఓ రఘువరన్ శుక్రవారం సందర్శించారు. దోమలకుంట గ్రామంలో 60మంది కూలీలతో కాంటూరు కందకాలు త్రవ్వే పనిని డిఆర్డిఓ ప్రారంభించారు. బతికపల్లి గ్రామంలో నిర్మిస్తున్న పశువుల షెడ్డు, గొర్రెల షెడ్డులను, నర్సరీని డిఆర్డిఓ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ముంజ మహేశ్వరి - మధుకర్ గౌడ్, బండారి మణెమ్మ - శ్రీనివాస్, ఉప్పులంచ భవాని - లక్ష్మణ్, ఏఎంసి డైరెక్టర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, ఈజీఎస్ ఏపీఓ అనిల్ కుమార్, టీఏ రాజేశం, పంచాయతీ కార్యదర్శులు నిఖిల్ రెడ్డి, అనిత, ఫీల్డ్ అసిస్టెంట్ లు ఉన్నారు.



# ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ హ్యూమానిటీ...

**-తెలంగాణ ఉద్యమకారుడి కుమారుడికి ఫీజులో రాయితీ**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 23 :** క్రమశిక్షణ..విజయంకు చిరునామాగా పేరున్న ఢిల్లీ ఢిఫెన్స్ అకాడమీలో హ్యూమానిటీ కూడా ఉందని నిరూపించుకుంది. తెలంగాణ ఉద్యమకారుడు దేవి లక్ష్మీనర్సయ్య కుమారుడికి ఫీజులో రాయితీ ప్రకటించి పెద్ద మనసు చాటుకుంది. ఇప్పటివరకు సమాజంకు ఎంతోమంది సైనికులను అందించిన డిఫెన్స్ అకాడమీ విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తయారు చేయడంలో రికార్డు ఉంది.ఐతే సామాజిక కార్యకర్త దేవి లక్ష్మీనర్సయ్య సమాజ సేవలను అకాడమీ చైర్మన్ సతీశ్ రెడ్డి గుర్తించి మానవత్వం చాటారు. లక్ష్మీనర్సయ్య కుమారుడు దేవి రితిక్ కు ఇంటర్ సెకండియర్, హాస్టల్ వసతిలో ఫీజు రాయితీ కల్పించి గొప్ప వ్యక్తిత్వంను చాటుకున్నారు.కాగా, దేవి లక్ష్మీనర్సయ్య కూడా పోలీస్ ఉద్యోగంను తెలంగాణ కోసం తృణప్రాయంగా త్యజించి ఆపై పూర్తి సమయం సామాజిక సేవకు కేటాయించి సమాజ ఉన్నతిలో కీలక పాత్ర పోషిస్తున్నాడు.ఎంతో




మంది నిరుపేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సహకారం అందిస్తున్నాడు. తనకు వచ్చే పెన్షన్లో 30 శాతం పేద విద్యార్థులకే ఖర్చు చేస్తున్నాడు.పాల కులు మాత్రం ఆయన త్యాగంను గుర్తించలేదు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఉద్యోగంను వదులుకున్న లక్ష్మీనర్సయ్యను గత కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో ఏనాడూ పట్టించుకోలేదు. సొంతిల్లు లేని లక్ష్మీనర్సయ్యలోని ఔన్నత్యం, వ్యక్తిత్వంను గుర్తించిన డిఫెన్స్ అకాడమి చైర్మన్ సతీష్ రెడ్డి...దేవి రితిక్ చదువుకు ఫీజు రాయితీ ప్రకటించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# మంథని మున్సిపాలిటీలో బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) జనవరి 23 :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ లోని బీజేపీ పార్టీ ఆఫీస్ లో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మునిసిపల్ ఎన్నికల కార్యాశాల మీటింగ్ నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిలుగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవ రెడ్డి ,జిల్లా ఇంచార్జ్ రాజమౌళి గౌడ్ , పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి గారు,పెద్దపల్లి జిల్లా ఎన్నికల ఇంచార్జి కొయ్యల ఏమజి ,మంథని ఎన్నికల కన్వీనర్ అర్జున్ రావు మంథని మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ సత్య ప్రకాష్,బీజేపీ సీనియర్ నాయకులు చల్లా నారాయణరెడ్డి పాల్గొని.ఈ కార్యక్రమని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.....మునిసిపల్‌లో అని వార్డులలో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చెయ్యాలి, కాంగ్రెస్ ప్రభుత్వం వైపల్యం ప్రజలు తెలియజేస్తు,అమలు కానీ దొంగ హామీలు,ప్రజలకు వివరించాలి, కేంద్రం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకలు వివరిస్తూ అభ్యర్థులు ప్రచారం నిర్వహించాలి, బడుగు బలహీన వర్గం ల అభివృద్ధి కేవలం బీజేపీ తోనే సాధ్యం అని, అన్నారు.ఈ సమావేశంలో మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్,ప్రధాన కార్యదర్శి లు సామల అశోక్,ఎడ్ల సాగర్,కో కన్వీనర్ నాంపల్లి రమేష్,సోషల్ మీడియా ఇంచార్జ్ ఒజ్జల మురళి,సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్,చిలువేరి సతీష్,బోయిని నారాయణ ,కోరబోయిన మల్లికార్జున్,బూడిద తిరుపతి,రాపాక శంకర్,విష్ణు.వేల్పుల సత్యం,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అతివేగం ప్రమాదకరం



**-డ్రైవర్ల రహదారి భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి**


**-హుజురాబాద్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కంచి వేణు**

**చురకలు విలేఖరి వీణవంక జనవరి 23 :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా శుక్రవారం జమ్మికుంట లారీ అసోసియేషన్ డ్రైవర్లకు అవగాహన కల్పించారు వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి భద్రత నియమాలు పాటించాలని మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కంచి వేణు అన్నారు. వాహనదారులకు రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లకు రహదారి భద్రత,ట్రాఫిక్ నిబంధనలు ప్రథమ చికిత్సపై అవగాహన సదస్సు ప్రమాదాల నివారణ మరియు సురక్షిత డ్రైవింగ్ పద్ధతులను వివరించే పోస్టర్లు ఏర్పాటు డ్రైవర్ ఒక వ్యక్తిగత అనుభవం కాకుండా సామాజిక బాధ్యతగా వాహనం నడిపే వారందరూగా గుర్తించ బడాలి.రహదారి భద్రత నియమాలను సక్రమంగా పాటించడమే రహదారి ప్రమాదాల నివారణకు ముఖ్యమైన మార్గం.అందుచేత వాహనాదారులు యాజమాన్యంలో డ్రైవర్లు రహదారి భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటార్ వాహనాలు నడపడం మరియు సెల్ ఫోన్ తో మాట్లాడుతూ నడపకూడదని తెలియజేశారు.వాహనము మలుపు తిరుగుతున్నప్పుడు నిలుపు ఉన్నప్పుడు చేతితో సరైన సంకేతాలు ఇవ్వాలి. ముందు వెళ్ళే వాహన డ్రైవరు గారి ఇవ్వనిచో వాహనము దాటుటకు ప్రయత్నించకండి.కదులుతున్న వానని ఎక్కడం కానీ దిగడం కానీ చేయకూడదు.రాత్రి సమయంలో ఎదురుగా వాహనములు వచ్చినప్పుడు హెడ్లైట్ డిమ్ చేయాలి.ఇరుకు వంతెన వద్ద ట్రాఫిక్‌ను గమనించి సహనము తో దాటాలి.క్షేమంగా చేరుటకు ఏకైక మార్గం.తడిగా ఉన్న ఆయిల్ ఉన్న ఇసుక దుమ్ము బురద రోడ్డుపై వేగంగా వెళ్ళుట ప్రమాదకరం.రోడ్డు నిబంధనలు సూచనలకు డ్రైవర్లకే కాదు కుండా పాదాచారుల కూడా వర్తింపచేస్తాయి. పాదాచార్యులు రోడ్డుకు ఇరువైపులా చూసి వాహనము రానప్పుడు జీబ్రా లైన్లో వద్దనే రోడ్డును దాటాలి. నిర్ధారిత స్థలంలో మాత్రమే వాహనాన్ని పార్కింగ్ చెయ్యాలి.మార్గం రాత్రి వేళలో వాహనాన్ని నిలిపించినప్పుడు పార్కింగ్ లేటు తప్పనిసరిగా వెయ్యాలి. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ డ్రైవర్లు మరియు క్లీనర్లు రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ రెసిడెన్స్ పాఠశాల పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు విలేఖరి,హుజురాబాద్, జనవరి, 23 :** హుజురాబాద్ పట్టణము లో జామే మసీద్ ఆవరణములో శుక్రవారం రోజు నమాజు తర్వాత మైనార్టీ రెసిడెన్స్ పాఠశాల పోస్టర్ ఆవిష్కరణ ముస్లిం మైనారిటీ మరియు ఇతర విద్యార్థులను మైనార్టీ రెసిడెన్స్ పాఠశాలలో చేర్పించండి వారి యొక్క భవిష్యత్తును చక్కదిద్దవలసిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులు తీసుకోవాలని హుజరాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మీ పిల్లలను బడిలో చేర్పించడానికి తల్లిదండ్రులకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ పిలుపుచ్చినారు.ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ మైనార్టీ రెసిడెన్స్ పాఠశాలలో 5వ తరగతి నుండి డిగ్రీ వరకు చదివించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్క విద్యార్థి మీద ఒక సంవత్సరానికి ఖర్చు ఒక లక్ష 30 వేలు ఖర్చు పెడుతుంది ఈ యొక్క మైనార్టీ రెసిడెన్స్ పాఠశాలలో ఉచితముగా భోజనం ఉదయం పూట ఫలహారాలు పాలు బిస్కెట్స్ డబల్ రోటి అరటి పళ్ళు ఇలాంటి ఎన్నో రకాల పలహారాలు అందిస్తున్నారు ఉదయం పూట ముస్లిం పిల్లలకు ఖురాన్ చదివించటం నమాజ్ ఇలా చదవాలి నేర్పించడం ఇంగ్లీష్ మీడియం చదివిస్తున్నారు మీ పిల్లలను మైనార్టీ రెసిడెన్స్ పాఠశాలకు పంపించండి వారి యొక్క భవిష్యత్తు చక్కదిద్దండి వారు చదువుకున్న తర్వాత తల్లిదండ్రులను కూడా పోషిస్తారు కనుక మీ ఇంటి వద్ద ఉన్న బాల బాలికలను పాఠశాలలో చేర్పించండి వారికి చదువు నేర్పించండి ఇలాంటి అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చదివించడానికి మైనార్టీ రెసిడెన్స్ బాయ్స్ మరియు బాలికల పాఠశాల లో చేర్పించండి హుజురాబాద్ నియోజకవర్గంలో హుజురాబాద్ పట్టణంలో బాలుర మైనార్టీ రెసిడెన్స్ పాఠశాల జమ్మికుంట లో బాలికల మైనార్టీ రెసిడెన్స్ పాఠశాల ఉంది కనుక అడ్మిషన్ మొదలైనాయి కనుక మీ పిల్లలను తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మైనార్టీ రెసిడెన్స్ పాఠశాలలలో చేర్పించండి పిల్లల భవిష్యత్తును చక్కగా దిద్దండి అని అందరూ తల్లితండ్రులకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ పిలుపు ఇచ్చి నారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు ముస్లిం మైనార్టీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ ఫహీం మిర్జా అఫ్జల్ బిగ్ మహమ్మద్ అప్సర్ మహమ్మద్ గఫార్ సయ్యద్ సయ్యద్ అబ్దుల్ కరీం సయ్యద్ అబ్దుల్ రహీం మహమ్మద్ నాజూ హుస్సేన్ చాంద్ మహమ్మద్ సలీం మైనార్టీ రెసిడెన్స్ పాఠశాల ప్రిన్సిపాల్ కే కుమార స్వామి వార్డెన్ ఇంతియాజ్ ఉపాధ్యాయులు కిరణ్ చంద్రమోహన్ బాబా షరీఫ్ ప్రశాంత్ పాల్గొన్నారు.



# ఆపిల్ కిడ్స్ పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 23 :** కమాన్‌పూర్ మండల కేంద్రం లో గల ఆపిల్స్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా సాముహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో వేద పండితుల చేత నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కమాన్‌పూర్ మండలంలో నీ చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దాదాపుగా 15 మంది అక్షరాభ్యాసం చేయించుకోవడం జరిగింది వీరికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిన్ రెడ్డ కిషన్‌రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చ గిరి రాము బిజెపి జిల్లా కార్యదర్శి జంగపల్లి అజయ్ పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని చేపించినారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకటరెడ్డి మాట్లాడుతూ బాసరకు వెళ్ళి అక్షరాభ్యాసం చేపించుకోవడం వీలుకానటువంటి వారందరి కూడా ప్రతి సంవత్సరం మా పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని జరుపుతున్నామని తెలియపరిచారు రాబోవు రోజుల్లో కూడా తప్పనిసరిగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి కమాన్పూర్ పట్టణ ప్రజలకు మరింత మంచి విద్యను అందించడమే మా యొక్క లక్ష్యమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా చత్రపతి శివాజీ అధ్యక్షులు మల్యాల రాజశేఖర్ చిన్నారులకు పలుకలు మరియు నోట్ బుక్స్ అందించారు పాఠశాల ప్రిన్సిపాల్ రాజమణి భూలక్ష్మి గౌతమి ప్రియాంక నాగరాణి చామంతి సంధ్య పాల్గొన్నారు.

# బుద్ధిని ప్రసాదించే సరస్వతి మాతను నిత్యం ఆరాధించాలి



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 23 :** కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం శ్రీరాముల్లపల్లి కెజీబివి పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లావణ్య మాట్లాడుతూ బుద్ధిని ప్రసాదించే సరస్వతి మాతను నిత్యం ఆరాధించాలని, అమ్మవారిని వివిధ నామాలతో వివిధ ప్రాంతాలలో కొలవడం జరుగుతుందని వారు చెప్పారు.విద్యార్థులకు జ్ఞానం, వివేకం,బుద్ధి,విజయం,ధైర్యం,అభయం రావాలంటే అమ్మవారిని కొలవాలని ఈరోజు అమ్మవారి జన్మదినాన్ని పురస్కరించుకొని శిశిర రుతువులో వసంతున్ని స్వాగతించడం జరుగుతుంది.విద్యార్థులకు వసంత పంచమి ఒక ప్రత్యేకమైన రోజు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రామగిరి మండలంలో అక్షరాభ్యాసం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 23 :** రామగిరి మండలం కలవచర్ల అంగన్ వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం సర్పంచ్ రేండ్ల శారదకుమార స్వామి చేయించారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పంచాయతి లోని సమగ్ర శిశు అభివృద్ధి సేవ పథకం అంగన్ వాడి కేంద్రంలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్యాల పద్మ,కొయ్యడ పద్మ ,ఆశా వర్కర్లు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

**-జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి**

**-ఫిబ్రవరి 12న దేశవ్యాప్త జాతీయ సమ్మెను విజయవంతం చేయాలి**

**-సిపిఐఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లేల్లెల బాలకృష్ణ**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, జనవరి 23 :** దేశ ప్రధాని నరేంద్రమోది పాలనలో ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు అవాలంబిస్తూ కొత్త సమస్యలను తీసుకువస్తున్నాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లేల్లెల బాలకృష్ణ ప్రభుత్వ తిరుపై మండి పడ్డారు.సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశం కోమటి చంద్రశేఖర్ అధ్యక్షతన శుక్రవారం జగిత్యాల పట్టణంలోని జిల్లా కార్యాలయంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా సిపిఐఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లేల్లెల బాలకృష్ణ హాజరైయారు.ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో విబిజి రాష్ట్రా అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని తెలిపారు.పాత చట్టాన్ని మహాత్మా గాంధీ పేరును తొలగించడమే ప్రధాన ఉద్దేశం తో పలకడానికి వీలు లేనటువంటి హిందీ ఇంగ్లీష్ పదాలతో కూడిన వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారనీ బాలకృష్ణ ధ్వజమేత్తారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కొరకు ఈ పథకం లో 100రోజుల పనిని 125 రోజులకు పెంచుతున్నామని ప్రజలను నమ్మిం చడం కోసం 125రోజులకు పెంచారూ. కానీ రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు 200 రోజుల పని దినాలు కల్పించాలని చాలా సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. 25 రోజుల పని నోటిఫైడ్ ఏరియాలకు మాత్రమే వర్తిస్తుందని,కేంద్ర ప్రభుత్వము గత చట్టంలో 90శాతం నిధులు ఇవ్వాల్సి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10శాతం మాత్రమే ఇవ్వాల్సి ఉండే. కానీ ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేయడం కొరకు రాష్ట్రాలు 40 శాతం వాటా చెల్లించాలని ఈ చట్టంలో పొందుపరిచారు.దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇవ్వవు బ్రేక్ అవుతాయన్నారు.ఈ విధంగా ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం అవుతుందోనని ఆందోళన వ్యక్తం చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని పని దినాలను 200రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు.కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారు.దీని ద్వారా కార్మికుడు సంఘం పెట్టు కునే హక్కు నీ సమ్మె చేసే హక్కుని కోల్పోయే పరిస్థితి వచ్చింది. వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిన నరేంద్ర మోడీ సర్కార్ రైతులు పెద్ద ఎత్తున సంవత్సర కాలంగా పోరాటం చేసి అనేకమంది అమరులై నరేంద్ర మోడీ మెడలు వంచి రెండు చేతుల క్షమాపణ చెప్పించిన ఘనత రైతు పోరాటం ప్రజలది అన్నారు.వెంటనే తప్పుడు చట్టాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు ఇందూరి సులోచన, కోమటి చంద్రశేఖర్,సిఐటియు జగిత్యాల జిల్లా,అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పొల్గొని మాట్లాడారు,సిఐటియు జగిత్యాల జిల్లా కోశాధికారి వెలమలపల్లి వెంకటాచారి జిల్లా కమిటీ సభ్యులు కుంచెం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,జనవరి 23 :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లాలోని జగిత్యాల మున్సిపాలిటీ,రాయికల్ మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్యకు తమ దరఖాస్తులు అందజేయాలని కోరారు. దరఖాస్తు చేసే అభ్యర్థి తమ పాస్పోర్టు సైజు ఫోటోను దరఖాస్తు వెంట జత చేయాలని, వివరాలకు 7780127677 ఫోన్లో సంప్రదించాలని సందయ్య కోరారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు



**చురకలు విలేకరి,మెట్పల్లి, జనవరి 23 :** మెట్పల్లి మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సరస్వతి మాతకు అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పదవ తరగతి విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, నంబి రాజేందర్ శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 23 :** జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసిఎస్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు అక్కినపెల్లి కాశీనాథం,చిట్ల గంగాధర్,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, నాయకులు గంగాధర్,రాములు,శ్రీనివాస్,వెంకట్ రెడ్డి,రాజన్న,గంగాధర్,కృష్ణ, సంతోస్,గంగారాం,రవి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక చూపాలి




**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 23 :** పిల్లల చదువు పట్ల తల్లిదండ్రుల ప్రత్యేక చూపాలని ఎసెకెఎస్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి.నాగభూషణం అన్నారు. శుక్రవారం కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి, పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాగభూషణం మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, గతంలో కంటే ఎక్కువగా ప్రవేశాలు జరుగుతున్నాయని, ఉత్తమైన ఫలితాలు వస్తున్నాయన్నారు. విద్యార్థులు ఈఏసిపిటి, జెఈఈ మెయిన్స్, నీట్ ప్రవేశ పరీక్షలకు సన్నధం కావాలని, పిల్లల చదువు పట్ల తల్లిదండ్రుల ప్రత్యేక చూపాలని, త్వరలో జరగునున్న పబ్లిక్ పరీక్షలకు సంసిద్ధులను చేయాలని కోరారు. అనంతరం కళాశాలలో చదివి ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న పూర్వ విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో వసంత పంచమి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 23 :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎఫ్సీఐ గౌతమి నగర్ పరిధిలోగల చైతన్యపురి కాలనీలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.చైతన్యపురి కాలని పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా పిల్లలం దరికీ అక్షర అభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామ పంచాయతీ కార్యదర్శి బచ్చల ప్రసాద్, మేఘన కుమారుడైన బచ్చల లక్షిత్ నకు అక్షరాభ్యాసం చేయించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ : శైలజ , పురోహితులు: అశోక్ శర్మ శాస్త్రి , పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# చలి తీవ్రతతో గుండెపోటు ప్రమాదం




**-అవగాహన సదస్సులో మెడికవర్ వైద్యులు**

**చురకలు ప్రతినిధి కోరుట్లజనవరి 23 :**

చలి తీవ్రత కారణంగా రక్తం చిక్కబడటం నరాలు కుంచించుకు పోవడం వల్ల గుండెపై ఒత్తిడి పెరిగి గుండెపోటు వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుందని మెడికవర్ వైద్యులు తెలిపారు శుక్రవారం కోరుట్ల పట్టణంలోని ఇస్తా హోటల్లో చలికాలంలో వచ్చే గుండె సంబంధిత వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మెడికవర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మిగతా సీజన్లతో పోలిస్తే చలికాలంలో నీరు తక్కువగా తాగడం వల్ల రక్తం చిక్కబడటం ఆస్తమా సమస్యలు పొగతాగడం వల్ల ఊపిరితిత్తుల దారులు మూసుకుపోవడం మద్యం సేవించడం వంటి కారణాల వల్ల గుండెపై అధిక ఒత్తిడి పడుతుందన్నారు దీంతో పాటు రక్తసరఫరాలో ఇబ్బందులు ఏర్పడి గుండెకు సరిపడా ఆక్సిజన్ అందక గుండెపోటు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.గుండె వ్యాధిగ్రస్తులు తీవ్రమైన చలిలో అనవసరంగా బయటకు వెళ్లకూడదని సూచించారు ముఖ్యంగా షుగర్ కిడ్నీ బీపీ క్యాన్సర్ టీబీ వంటి వ్యాధులతో బాధపడే వారు మరింత జాగ్రత్తగా ఉండాలని తగినంత నీరు తీసుకుంటూ తేలికపాటి వ్యాయామం చేస్తూ వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో కార్డియాలజిస్టు డాక్టర్ అనీష్ పబ్బా అనెస్థీషియా హెడ్ డాక్టర్ వినయ్ మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ దాసరి చంద్రశేఖర్ సాయితేజ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి సీఎంఓను కలిసిన కార్మిక నాయకులు

**చురకలు ప్రతినిధి కమాన్పూర్ జనవరి 23 :** సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ను రామగుండం రీజియన్ సింగరేణి సంస్థ కార్మిక నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.హైదరాబాదులో వసంత పంచమి రోజున సింగరేణి భవన్ లో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ బాలకోటయ్య డాక్టర్ రాజేశ్వర్ లా మేనేజర్ శ్రీమతి మాధవి ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ నాయకులు ఇరుగురాల శ్రీనివాస్ ఆర్ జి త్రీ సెక్రటరీ ఐరేని ఉదయకుమార్ అండ్ ఏ ఎల్ పి పిట్ సెక్రటరీ శంకర్ దయాల్ శర్మ కలవడం జరిగింది. ఈ సందర్భంగా వసంత పంచమి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రామగుండం రీజియన్ విశేషాలను అడిగి తెలుసుకున్నారు.

# గ్రామాలలో సర్పంచ్‌లు సుపరిపాలన అందించాలి

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్‌లకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి), జనవరి 23 :** గ్రామాలలో సర్పంచ్‌లు సుపరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం పెద్ద కాల్వలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్‌లకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,నూతన సర్పంచ్ లు 5 రోజుల పాటు అందించిన శిక్షణలోని అంశాలను దృష్టిలో పెట్టుకుని రాబోయే ఐదు సంవత్సరాల పాటు గ్రామాలలో సుపరిపాలన అందించాలని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వచ్చిన మార్పులను కూడా సర్పంచ్‌లు గమనించాలని,వివిధ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించు కుంటూ పంచాయతీ అభివృద్ధికి నిధులు ఎలా సమకూర్చుకోవాలి,గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, గ్రామంలో నూతన నిర్మాణాలకు,లే ఔట్‌లకు అనుమతుల మంజూరుకు పాటించా ల్సిన నియమ నిబంధనలు వంటి అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ,భారీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం మాత్రమే సర్పంచ్ కర్తవ్యం కాదని, గ్రామ పరిపాలన సరిగ్గా ఉండేలా సర్పంచ్ నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, విద్యుత్ దీపాలు సరిగ్గా వెలిగేలా చూడటం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి గ్రామ అభివృద్ధి కోసం అందరం కలిసి పని చేయాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ ప్రజల ఆశీర్వాదం ఉంటే 20 నుంచి 30 సంవత్సరాల పాటు సర్పంచ్ పదవిలో మనం కొనసాగుతామని ఎమ్మెల్యే తెలిపారు. చివరి ప్రాంతాలకు మిషన్ భగీరథ క్రింద త్రాగు నీరు సరిగ్గా అందని పక్షంలో అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వెంటనే చేపట్టాలని అన్నారు.గ్రామాల అభివృద్ధికి సీఎం నుంచి కలెక్టర్ వరకు ప్రతి ఒక్కరి సహకారం ఉంటుందని అన్నారు. సర్పంచ్ ఎటువంటి ఒత్తిడులకు గురి కావద్దని, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం మనకు ఉన్న హక్కులు బాధ్యతలు గురించి తెలుసుకొని అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితి అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు ఆలయ అర్చకుల నిరసన



**-ఆలయ ఈవో తీరుపై అర్చకుల అసంతృప్తి**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 22 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు శుక్రవారం ఆలయం మందు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ఆలయ ఈవో శ్రీకాంత్ రావు అర్చకులకు తగిన గౌరవం ఇవ్వడం లేదని, ఈవో శ్రీకాంత్లారావు దౌర్జన్యం నశించాలని, అర్చకులకు తగిన గౌరవం ఇవ్వని శ్రీకాంత్రావు పై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆలయ అర్చకులు నిరసన తెలుపుతున్న విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారితో మాట్లాడి ఆందోళన విరమించాలని కోరారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే తెలిపినట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

# నలంద ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభం

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 23 :** కోరుట్ల పట్టణంలోని కల్లూర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన నలంద ఇంటర్నేషనల్ స్కూల్ ను శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలంద ఇంటర్నేషనల్ స్కూల్‌లో సీబీఎస్ఈ సిలబస్‌తో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు విద్యాబోధన అందించనున్నట్లు తెలిపారు అలాగే డే అండ్ రెసిడెన్షియల్ సౌకర్యాలతో ఏసీ క్యాంపస్‌లో ఆధునికవసతులతో స్కూల్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ విద్యాఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు అనంతరం నలంద ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం జువ్వాడి నర్సింగరావును శాలువాతో ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు నలంద ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్య వ్యవస్థలో యువత ఓటరుగా నమోదు కావాలి



**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 23 :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అనేది ప్రాధాన్యమని యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ నాగార్జున అన్నారు. శుక్రవారం రాయికల్ తాహసిల్దార్ కార్యాలయంలో ముందస్తు నేషనల్ ఓటర్స్ డే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యువతను ఓటు హక్కు వినియోగం వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రతి సంవత్సరం జనవరి 25న నేషనల్ ఓటర్స్ డేను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఎన్నికల విభాగాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు, ప్రతిజ్ఞ స్వీకరణ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, ఓటు హక్కు బాధ్యతతో వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని,ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని అధికారులు సూచించారు. నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు నిర్వహించడమే ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని, ఓటర్లు భయపడకుండా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సుష్మ,ఏఈ ప్రసాద్,ఆర్ఐ లు పద్మయ్య, దేవదాస్, సిబ్బంది రాజేందర్,జిపిఓలు, అంగన్వాడి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలో రాయికల్ ఉపాధ్యాయుడికి ద్వితీయ స్థానం



**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 23 :** సంగారెడ్డి జిల్లాలో జరిగిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ రూపొందించిన సూపర్ సైన్స్ కిట్ ఉపాధ్యాయ బోధనోపకరణాల విభాగంలో ద్వితీయ బహుమతి సాధించినట్లు మండల విద్యాధికారి రాఘవులు గురువారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్ రమేష్, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాశాఖాధికారి రాము, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, మండల విద్యాధికారి రాఘవులు, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉప సర్పంచ్ కొడిమ్యాల శేఖర్, ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మి, మండల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# మైతాపూర్‌లో సుభాష్ చంద్రబోస్ జయంతి



**చురకలు విలేకరి,రాయికల్,జనవరి 23 :** "నాకు రక్తం ఇవ్వండి మీకు స్వాతంత్ర్యం ఇస్తాను"అనే నినాదంతో యువతను ఉర్రూతలూగించి, ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఆజాద్ హింద్ ఫౌజ్)ను స్థాపించి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సుభాష్ చంద్రబోస్ పోరాడారని బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు సద్ది మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1897 జనవరి 23న ఒడిశాలోని కటక్‌లో జన్మించిన ఆయన, దేశ స్వాతంత్ర్యానికి తన జీవితాన్నే అంకితం చేశారని కొన్ని ఆడారు. నేతాజీ ధైర్యం,దేశభక్తి,త్యాగం భారత యువతకు స్ఫూర్తిగా పిలుసా యని ఆయన ఆశయాలు,స్వతంత్రం, స్వాభిమానం,స్వావలంబన ఈరోజు వరకు మనకు దారి చూపుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ఎనగందుల రాజు, ప్రధాన కార్యదర్శి శివనీతి అమరేందర్, నాయకులు లక్ష్మీనారాయణ,శివ నీతి కిష్టయ్య,రమ,రజిత,శ్రీనివాస్, గంగారెడ్డి ,లింగారెడ్డి,జైపాల్ పాల్గొన్నారు.

# అవకతవకలు జరిగాయని హైకోర్టులో రిట్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 23 :** రామగుండం కార్పొరేషన్ లో వార్డు డివిజన్లో అవకతవకలు జరిగాయని మేయర్ పదవి సైతం బీసీ కి రావాలని మేకల శ్రీధర్ ఎన్సీపీ నాయకుడు హైకోర్టు ఆశ్రయించాడు. దీన్ని హైకోర్టు స్వీకరించి విచారణ జరిపించడానికి ఏడు రోజులు సమయం ఇచ్చింది దీనికి సంబంధించిన విషయంపై పూర్తి వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది రామగుండం కార్పొరేషన్ లో వార్డులలో ఎందుకు ఆవుతకలు జరిగాయి 50 డివిజన్ ఉన్న వార్డులు 60 గా పెంచడానికి కారణం ఏమిటి ఉన్నవార్డులే ఇబ్బందిగా ఉంటే లేని వార్డులపై ప్రక్షాళన ఏంటి అనేదానిపై శ్రీధర్ తమ దరఖాస్తుల కోరగా కోర్టు దాన్ని స్వీకరించి పూర్తి వివరణ ఇయ్యాలని కార్పొరేషన్ శాఖ అధికారులకు ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసింది దేనితో నోటిఫికేషన్ కాస్త వాయిదా పడే అవకాశం కల్పిస్తుంది.